త్యాగాల స్మరణే బక్రీద్



తాండూరు: చెన్‌గేష్‌పూరు సమీపంలోని ఈద్గాలో సామూహిక ప్రార్థనలు



తాండూరు: బక్రీద్ వేడుకల్లో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి

తాండూరు, జూన్ 17: బక్రీద్ పండుగను సోమవారం తాండూరు నియోజకవర్గంలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. తాండూరు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండలాల్లోని ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి ఈద్గా, మసీద్‌ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తాండూరు పట్టణ శివారులోని చెన్‌గేష్‌పూరు మార్గంలో ఉన్న ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు ఖురాన్ బోధనలు, బక్రీద్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ త్యాగ గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు అలయ్‌బలయ్ చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలుపుకొన్నారు. ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన (ఈద్-ఉల్-జుహా)లో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్‌పటేల్, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు ముస్లింలను ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ తాండూరు ఈద్గా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. హిందూ, ముస్లింలు ఐక్యంగా ఉంటూ మత సామరస్యాన్ని చాటాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం, మైనార్టీలకు పెద్ద పీట వేస్తుందన్నారు. ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ అందరి దైవం ఒక్కటేనని అందరం కలిసికట్టుగా సమసమాజ అభివృద్ధికి కృషి చేయా లన్నారు.



వికారాబాద్: ఎన్నెపల్లిలో ...

వికారాబాద్ నియోజకవర్గంలోని మర్పల్లిలో..

పరిగి: పరిగి పట్టణంతోపాటు మండలంలోని గ్రామాల్లో బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. పరిగిలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం వారికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పరశురాంరెడ్డి, క్రిష్ణ, సిద్ధాంతి అభిరామ్, హన్మంతు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మండల పరిధిలోని గ్రామాల్లో ముస్లిం సోదరులకు ప్రజా ప్రతినిధులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

వికారాబాద్: వికారాబాద్ పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ముస్లింలు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ఆలంపల్లి, బూర్గుపల్లి, ఎన్నెపల్లి, శివారెడ్డిపేట తదితర ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు ఖురాన్‌ను బోధించారు. బక్రీద్ పండుగ విశిష్టతను తెలియజేశారు. చిన్నారులు, పెద్దలు ప్రార్థనలో పాల్గొన్నారు. ప్రార్థన అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ చెప్పుకొన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

కొడంగల్: బక్రీద్ వేడుకను మండల పరిధిలోని ముస్లింలు ఘనంగా జరుపుకొని శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. పట్టణంలోని ఆయా మసీదుల్లో ప్రార్థన లు ముగించుకొన్న అనంతరం ఈద్గా ప్రదేశానికి ర్యాలీగా వెళ్లి నమాజ్ నిర్వహించారు.

పరిగి: ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి , మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్: తాండూరు: వేడుకల్లో శుభప్రద్‌పటేల్

ప్రతి పల్లెకూ బస్సు సౌకర్యం

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, జూన్ 17: అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులు వేయిస్తామని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. సోమవారం పరిగి నుంచి మరికల్-మహబూబ్‌నగర్ వయా ముజాహిద్‌పూర్, పగిడ్యాల్-కొత్లాబాద్ బస్సు సర్వీసులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సంక్షోభం నుంచి నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు బస్సులు రద్దు చేశారన్నారు. ఇటీవల పరిగి డిపోకు 17 కొత్త బస్సులు మంజూరు చేయించినట్లు తెలిపారు. అన్ని రూట్లలో బస్సు సర్వీసులు నడిపించేందుకు సిద్ధం చేస్తున్నామన్నారు. కొత్తగా రెండు బస్సులు వచ్చాయని, మరో 15 బస్సులు త్వరలోనే వస్తాయన్నారు. పరిగి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కులకచర్ల ఎంపీపీ సత్యమ్మ, ఆర్టీసీ డిపో మేనేజర్ కరుణశ్రీ, కాంగ్రెస్ నాయకులు పరశురాంరెడ్డి, లాల్ క్రిష్ణ ప్రసాద్, నర్సింహరావు, ఎదిరె క్రిష్ణ, బీఎస్ ఆంజనేయులు, భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తాండూరు: తాండూరు డిపో నుంచి ప్రతి పల్లెకూ బస్సు సౌకర్యం కల్పిస్తామని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తాండూరు-కొత్తూరు వయా యాలాల్, దేవనూర్‌కు స్థానిక నేతలు, అధికారులతో కలిసి నూతన బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.నియోజక వర్గంలోని వివిధ గ్రామాల నుంచి తాండూరు పట్టణానికి స్కూల్, కాలేజీలకు వచ్చే విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా ఆర్టీసీ బస్సులు నడిచేందుకు కృషి చేయాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. తాండూరు నియోజకవర్గంలోని బస్‌స్టేషన్లతో పాటు డిపోలో మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామన్నారు. అనంతరం ఆర్టీసీ ఆవరణంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం సమతారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుయ్యని

ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవాలి

తాండూరు ఆర్టీసీ డీఎం సమతారెడ్డి

బొంరాస్‌పేట, జూన్ 17 : ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించడానికి ఆర్టీసీ గ్రామాలకు బస్సు సర్వీసులను నడుపుతుందని, ప్రజలు ప్రైవేటు వాహనాలలో వెళ్లకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాండూరు డీఎం సమతారెడ్డి అన్నారు. సోమవారం తాండూరు డిపోకు వచ్చిన కొత్త బస్సుల్లో మొదటి బస్సును మండలంలోని కొత్తూరు గ్రామానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎం కొత్తూరు గ్రామానికి వచ్చి ప్రజలతో మాట్లాడారు. విద్యార్థులు, రైతులు, ప్రజల ప్రయాణ సౌకర్యార్థం తాండూరుకు వీలైనన్ని ట్రిప్పులు నడుపుతామని అన్నారు. తాండూరు నుంచి కొత్తూరుకు కొత్త బస్సును వేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహేందర్, కాంగ్రెస్ నాయకులు భీంరెడ్డి, భీంరావు, బాలప్ప, గుణశేఖర్ పాల్గొన్నారు.

కొత్తూరులో ప్రయాణీకులకు టికెట్ ఇస్తున్న డీఎం సమతారెడ్డి

ముంపు సమస్యలు తలెత్తకుండా చర్యలు

మన్సూరాబాద్, జూన్ 17: వర్షా కాలంలో వరదనీటి ముంపు సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధి బండ్లగూడలో రూ. 1.20 కోట్లతో చేపట్టనున్న వరదనీటి పైపులైన్ పనులకు సోమవారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరదనీటి పైపులైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి వర్షా కాలంలో లోతట్టు ప్రాంత ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూస్తామన్నారు. కాంట్రాక్టర్లు అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్క్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, కాలనీవాసులు రామ్మోహన్‌శర్మ, మాధవరెడ్డి, నాయకులు రావుల శ్రీనివాస్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ చింతల అరుణ

పశువులకు టీకాలు

కొడంగల్, జూన్ 17: సీజన్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునేందుకు గాను పశువులకు టీకాలు ఇప్పించాలని ఏడీ డా. నోవా తెలిపారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని పాతకొడంగల్ గ్రామంలో వెటర్నరీ సిబ్బంది పశువులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందించే టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో పశువులకు గొంతు, సప్పరోగం వ్యాధుల ప్రబలే అవకాశం ఉందని ఇటువంటి వ్యాధులను నుంచి పశువులను కాపాడేందుకు గాను ప్రభు త్వం ముందస్తుగా వ్యాధినిరోధక టీకాలు అంది స్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో జేవీవో వెంకటయ్య, వీఏ శేఖర్ తో పాటు గోపాల మిత్ర శివ పాల్గొన్నారు.

- వానలు పడాలని..

కొడంగల్, జూన్ 17: పుష్కలంగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని మహిళారైతులు గ్రామంలో సోమవారం కప్పకావడి నిర్వహించారు. కురిసిన వర్షాలకు విత్తనాలను నాటుకున్నామని, కానీ సకాలంలో వర్షాలు కురవక పోవడం వల్ల భూమిపాలు అయ్యే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురిసి విత్తనాలు మొలకెత్తాలని మహిళా రైతులు కప్పకావడిని నిర్వహించి ఇంటింటి ఊరేగింపు నిర్వహించారు.

సౌత్‌ఎండ్ పార్కు కాలనీ నుంచి బస్సు సేవలను ప్రారంభిస్తున్న అధికారులు

పలు కాలనీలకు బస్సు సేవలు ప్రారంభం

మన్సూరాబాద్, జూన్ 17: పలు కాలనీలకు మూడు సంవత్సరాల క్రితం నిలిచిపోయిన ఆర్టీసీ బస్సు సేవలను సోమవారం తిరిగి ప్రారంభించారు. బస్సు సౌకర్యం లేక పోవడంతో మన్సూరాబాద్ ప్రెస్‌కాలనీ, సౌత్ ఎండ్ పార్కు కాలనీ, సెవన్‌హిల్స్‌కాలనీ, డీపీ నగర్, చండీశ్వర్ కాలనీకి చెందిన ఉద్యోగులు, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఐదు కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు ఈ విషయాన్ని బండ్లగూడ ఆర్టీసీ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. రోడ్లపై ఇష్టానుసారంగా చేస్తున్న పార్కింగ్‌లు కూరగాయల సంతల వలన బస్సుల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడటమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కాలనీవాసులకు డిపో మేనేజర్ వివరించారు. డిపో మేనేజర్ సూచనల మేరకు కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు విషయాన్ని కార్పొరేటర్, జీహెచ్ ఎంసీ, ట్రాఫిక్ పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. ఇష్టానుసారంగా రోడ్లపైన పార్కింగ్‌లు, కూరగాయల మార్కెట్లను ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇవ్వడంతో ఆర్టీసీ బస్సు పునరుద్ధరణకు డిపో మేనేజర్ చర్యలు తీసుకున్నారు. సోమవారం ఉదయం సౌత్‌ఎండ్ పార్కు కాలనీ నుంచి బస్సులు ప్రారంభమయ్యాయి. ప్రతి రోజు ఉదయం 7:30 గంటలకు కోటి మీదుగా సికింద్రాబాద్, సెక్రటేరియట్‌కు రెండు బస్సులను నడపనున్నారు. బస్సులను పునప్రారంభించిన ఆర్టీసీ యాజమాన్యానికి కాలనీలవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

కేబుల్ బ్రిడ్జి వద్ద యువతి ఆత్మహత్యాయత్నం

- కాపాడిన పెట్రోలింగ్ మొబైల్ పోలీసులు

మాదాపూర్, జూన్ 17: గుర్తు తెలియని ఓ యువతి నిద్రమాత్రలు వేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పోలీసులు ఆ యువతిని కాపాడి.. సమీపంలోని దవాఖానకు తరలించి వైద్యం అందించారు. ఈ ఘటన సోమవారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ మల్లేశ్ కథనంప్రకారం.. గుర్తు తెలియని ఓ యువతి (25) మాదాపూర్ దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి వద్దకు వచ్చింది. నడక దారిన ఆత్మహత్య చేసుకునేందుకు నిద్ర మాత్రలు వేసుకొని.. బ్రిడ్జి పైనుంచి దూకేందుకు వెళ్తూ.. ఒక్కసారిగా రోడ్డుపై కుప్పకూలిపోయింది. అక్కడే ఉన్న పెట్రోలింగ్ మొబైల్ పోలీసులు గమనించి.. ఆ యువతిని సమీపంలో ఉన్న దవాఖానకు తరలించి చికిత్స అందించారు. దీంతో ఆ యువతి ప్రాణాలకు ఎటువంటి ప్రమాదం లేదని దవాఖాన వైద్యులు తెలపడంతో ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

దశల వారీగా అభివృద్ధి పనులు

బ్లడ్ బ్యాంక్ కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, జూన్ 17 : డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల్లో పటిష్టమైన ప్రణాళికతో దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని బ్లడ్ బ్యాంక్ కాలనీలో కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి, కాలనీవాసులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలోని పలు వీధుల్లో భూగర్భ డ్రైనేజీ పైపులైన్ సదుపాయం లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందని కాలనీవాసులు అనారోగ్యం బారినపడే ప్రమాదముందని అన్నారు. డివిజన్‌లోని శివారు కాలనీల్లో మౌలిక సదుపాయాల కొరత ఉందని, దశలవారీగా వాటిని ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, కాలనీవాసులు గాలయ్య, జంగారెడ్డి, మల్లేశ్ యాదవ్, సుధాకర్‌రెడ్డి, యుగంధర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

మత్తులో ద్విచక్ర వాహనదారులు

ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ -ఒకేరోజు 253 మంది పట్టివేత

సిటీబ్యూరో, జూన్ 17 (నమస్తే తెలంగాణ): నగరంలో ద్విచక్రవాహనదారులు మత్తులో తూగుతున్నారు. మత్తులో తూలుతున్న వీరు ఏ డివైడర్‌నో, ఏ బ్రిడ్జినో ఢీకొట్టడం.. లేదా ఎదురుగా వచ్చే వాహనాలను ఢీకొడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ ప్రమాదాల్లో మద్యం మత్తులో వాహనాలు నడిపినవారే కాకుండా, వారి కారణంగా ఏ పొరపాటులేని ఇతర వాహనదారులు, పాదచారులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం డ్రంక్ అండ్ డ్రైవ్‌కు శ్రీకారం చుట్టింది. అయితే, ప్రభుత్వం ఎన్ని కఠిన నిబంధనలు పెట్టినా, జైలు శిక్షలు వేసినా కూడా మందుబాబుల ప్రవర్తనలో మాత్రం ఆశించిన స్థాయిలో మార్పు రావడం లేదు. ప్రతి రోజు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో 80 శాతం మరణాలు డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగానే జరుగుతున్నాయి. దీనిపై అటు పోలీసులు, ఇటు సామాజిక వేత్తలు ఎంత ప్రచారం చేసినా, అవగాహన కల్పించినా ఫలితం లేకుండా పోతోంది. ఈ క్రమంలోనే ఈ నెల 15న ఒకే రోజు సాయంత్రం 6.30 గంటల నుంచి అర్ధరాత్రి 2 గంటల వరకు.. ఎనిమిదిన్నర గంటల్లో సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మొత్తం 349 మంది పట్టుపడ్డారు. అందులో 253 మంది ద్విచక్రవాహనదారులే ఉండటం గమనార్హం. అయితే, పట్టుబడిన వారిలో 21- 30ఏండ్ల వయస్సు వారే అధికంగా ఉన్నారని, ఆ తరువాత స్థానంలో 31- 40ఏండ్ల వయస్సు వారు ఉన్నట్లు సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ వెల్లడించారు.

- వైభవంగా శ్రీవారికి చక్రస్నానం

స్వామివారికి పుష్పయాగం నిర్వహిస్తున్నపూజారులు

హిమాయత్‌నగర్, జూన్ 17: కలియుగ దైవం వెంకటేశ్వరుడి 19వ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ముగిసాయి. హిమాయత్‌నగర్‌లోని లిబర్టీ వద్ద గల టీటీడీ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్లకు పల్లకి ఉత్సవంతో పాటు మహాపూర్ణా హుతి, చక్రస్నా నం, పుష్పయాగం, ధ్వజారోహనం కార్యక్రమాలు జరిగాయి. ఈనెల 12న ప్రారంభమైన బ్రహోత్సవాలు ప్రత్యేక పూజలతో ముగిశాయి. కార్యక్రమంలో టీటీడీ ఉపకార్యనిర్వహణ అధికారి ఎం.రమేశ్‌బాబు పాల్గొన్నారు.

హోటల్ పైనుంచి దూకి యువకుడి ఆత్మహత్య

మాదాపూర్, జూన్ 17: అనుమానాస్పద స్థితిలో యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన సోమవారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ కథనం ప్రకారం.. అనంతపురం జిల్లాకు చెందిన సాయి (29) సివిల్స్ ప్రిలిమ్స్ రాసేందుకు శనివారం సాయంత్రం హైదరాబాద్‌కు వచ్చాడు. ఈ నేపథ్యంలో మరుసటి రోజు సివిల్స్ పరీక్ష రాసిన అనంతరం స్నేహితులతో కలిసి మాదాపూర్ అయ్యప్ప సొసైటీలోని ఓయో రూంలోకి వెళ్లారు. ఆ తర్వాత హోటల్ భవనం 6వ అంతస్తు పైనుంచి దూకడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి వెళ్లారు. అతడితో పాటు ఉన్న మిగతా నలుగురు స్నేహితులపై అనుమానం వ్యక్తం చేస్తూ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా.. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని, పూర్తి వివరాలు తెలిసిన అనంతరం వివరాలను వెల్లడిస్తామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

భార్యతో గొడవపడి.. బలవన్మరణం

మేడ్చల్, జూన్ 17: భార్యతో గొడవపడి భర్త బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామానికి చెందిన సంతోష్(25) భార్యతో కలిసి ఉంటున్నాడు. ఆదివారం సంతోష్ తన భార్యతో గొడవపడి ఇంటి నుంచి బయటికి వెళ్లిపోయి, రెడ్డి శ్మశాన వాటిక సమీపంలో ఉన్న ఓ చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం ఉదయం గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

చెరువులో దూకి మహిళ ఆత్మహత్య

మేడ్చల్, జూన్ 17: కుటుంబ కలహాలతో ఓ మహిళ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మేడ్చల్ పట్టణంలోని ఎరుకల బస్తీకి చెందిన మధుసూదన్ భార్య శివలక్ష్మి సోమవారం మేడ్చల్ పెద్ద చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు చెరువులో నుంచి మృతదేహాన్ని బయటకు తీసి, పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

PUBLIC NOTICE

The public is hereby informed that my clients Mr. P.V.Ramakrishnam Raju, S/o. Mr. P.V.Narasimha Raj; Mr. P.V.Narasimha Raju and Mr. P.V.Subba Raju both Sons of Mr. P.V.Ramakrishnam Raju, R/o. Madhapur, Hyderabad are proposing to purchase jointly agricultural land admeasuring Ac. 2.10G in Sy.No. 400/A and 400/AA from Mr. Nandyala Rakesh Sharma, S/o. Mr. N.B.S. Rama Rao; agricultural land admeasuring Ac. 2.23G in 402 from Mr. Pabbati Chandramouli, S/o. Late Rukkaiah, R/o. Hyderabad represented by his Agreement of Sale-cum-General Power of Attorney holder Mr. A.Kiran Kumar, S/o. A.N.Rao, R/o. Hyderabad and agricultural land admeasuring Ac. 3.00G in Sy.No. 402/E1 and Sy.No. 402/E2 from Mr. Mangali Ramulu and Mr. Magali Yadagiri both Sons of Mr. M.Laxmaiah represented by their Agreement of Sale-cum-General Power of Holder Mr. B.Sukhjeevan, S/o. Ramachandra Reddy, R/o. Hyderabad. The above said lands are all situated at Kakloor Village, Shabad Mandal, Ranga Reddy District. Any person having any objection to this transaction or any adverse claim against the above said owners may contact the undersigned with supporting Documents of their claim within 7 days from this day, failing which the transaction would be concluded.

Sd/- **K.R. RAMAN,** Advocate
Hyderabad Law Associates
103, White House, Road No.13,
Banjara Hills, Hyderabad-500 034,
Phone No. 9848071207.

PUBLIC NOTICE

The General Public is hereby informed that, Our Client Sri Ragam Jangaiah Yadav, S/o. R. Laxminarayana Yadav, R/o. Gowlidoddi, Hyderabad, Telangana State have entered into an Agreement of Sale for purchasing the **agricultural land covered in Sy.No. 350/4/1, admeasuring Ac. 2-00 gts (out of total Ac. 7-23 gts), Situated at Kandhada Village, Chevella Mandal, Ranga Reddy District, Telangana,** from its owner Sri. Rajan Singh, S/o. Narayana Singh R/o Kandhada Village, Chevella, Ranga Reddy District. If anybody having any right, title, claim or interest over the said property or any objection for the said transaction shall file such objections with the undersigned within Three (03) days from the date of publication of this Notice with relevant proof thereof. Thereafter no claim will be entertained and Our Client will proceed with the sale transaction.

Sd/- **G.Shiva Krishna,** Advocate
11-5-8, G-2, First Floor, Happy Homes Castles, Near City Criminal Courts, Red Hills, Hyderabad-04